క్లుప్తంగా

ఆనంది బాయి జోషి జయంతి

కాకినాడ రూరల్: తొలి భారతీయ వైద్యురాలు ఆనంది బాయి జోషి జయంతిని రమణయ్యపేటలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. పూనాలో 1865 మార్చి 31న సనాతన బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఆనందీబాయి తనకు పుట్టిన బిడ్డ పది రోజులకే మరణించడంతో డాక్టర్ అవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుని తొలి భారతీయ వైద్యురాలిగా చరిత్రలో నిలిచారని వాకర్స్ సంఘ అధ్యక్షుడు అడబాల రత్నప్రసాద్ పేర్కొన్నారు. భర్త సహకారంతో వైద్య శాస్త్రాన్ని అమెరికాలో అభ్యసించి, తిరిగి దేశానికి వచ్చి కొల్హాపూర్ సంస్థానానికి వైద్యురాలుగా సేవలందించారన్నారు. క్షయ వ్యాధితో ఆమె మరణించారన్నారు. కార్యక్రమంలో ప్రసాద్ నాయుడు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, రాజా, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రవేత్త న్యూటన్‌కు నివాళి

కాకినాడ రూరల్: రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో శాస్త్రవేత్త సర్ ఐజాక్ న్యూటన్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సోమవారం ఘన నివాళులర్పించారు. గ్రంథాలయ విశ్రాంత అధికారి చింతపల్లి సుబ్బారావు మాట్లాడుతూ న్యూటన్‌ను ప్రపంచం సైన్స్ పితామహుడుగా కీర్తిస్తుందన్నారు. కార్యక్రమంలో అడబాల రత్నప్రసాద్, రెడ్నం రాజా తదితరులు పాల్గొన్నారు.

నేమాంలో వ్యక్తిపై దాడి

కేసు నమోదు



మేడిశెట్టి సత్తిబాబు

కాకినాడ రూరల్: మండలంలోని నేమాం గ్రామంలో రామాలయం వద్ద ఆదివారం రాత్రి గ్రామానికి చెందిన మేడిశెట్టి సత్తిబాబుపై అదే గ్రామానికి చెందిన గంటా సత్తిబాబు దాడి చేసి గాయపరచడంతో తిమ్మాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. ఇందుకు సంబంధించి ఎస్సై ఆర్‌వీవీఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ రామాలయం ప్రారంభోత్సవాన్ని పురస్కరించుకుని అన్నదానం కోసం వంట పనులకు గ్రామస్తుల ఆధ్వర్యంలో కూరగాయలు కోస్తుండగా మద్యం తాగి అక్కడికి వచ్చిన మేడిశెట్టి సత్తిబాబు అక్కడివారిని అకారణంగా దూషించడంతో గ్రామస్తులు వారించారు. అయినప్పటికీ వినకపోవడంతో గంటా సత్తిబాబు అతడిని గాయపరిచారు. రక్తం వచ్చేలా గాయలవ్వడంతో బాధితుడిని ఆస్పత్రిలో చేర్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్



ఈద్గా మైదానంలో నమాజ్ చేస్తున్న ముస్లింలు

- ప్రత్యేక ప్రార్థనలు చేసిన ముస్లింలు
- కిక్కిరిసిన ఈద్గా మైదానం

బోట్‌క్లబ్: నెలరోజుల ఉపవాసం అనంతరం ముస్లింలు రంజాన్ ప్రార్థనలతో కాకినాడ జేఎన్‌టియూకే వద్ద ఉన్న ఈద్గా మైదానం సోమవారం ముస్లింలతో కిక్కిరిసిపోయింది. ముస్లింలు రంజాన్ ప్రార్థనలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాకినాడ మెయిన్‌రోడ్డులో ఉన్న పెద్ద జామియా మసీదు ఇమామ్ అబ్దుల్ రజాక్ రిజ్వీ ఈద్ నమాజ్ నిర్వహించారు. ఈద్ నమాజ్ నిర్వహించిన ఇమామ్ రిజ్వీని నూరానీ జమాల్ తనయుడు బేర్ తరఫున నూరానీ కమిటీ సభ్యులు రెహ్మాన్‌ఖాన్, లాతీఫ్ ఖాన్‌లు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ముస్లింలు ఒకరికి ఒకరు రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకొన్నారు. ఈ సందర్భంగా పలువురు ముస్లిం పెద్దలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొస్తున్న వక్ఫ్‌బోర్డు సవరణ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రార్థనలో కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జామిదా మసీద్ అధ్యక్షుడు ఎస్ఏ జాజుద్దీన్, ప్రముఖ న్యాయవాదులు ఎస్‌కే మొహిద్దీన్, జవహర్ అలీ, ప్రముఖ వ్యాపారులు అలీషా పాల్గొన్నారు.

మహిళలకు వస్త్రాలు పంపిణీ

కాకినాడ రూరల్: బక్రీద్ పండగను పురస్కరించుకుని ముస్లిం మహిళలకు అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సైనిక ఉద్యోగి ఎస్.శ్రీనగేష్, అడబాల రత్నప్రసాద్, బుద్ధరాజు సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.



కరపలో పేద కుటుంబానికి నిత్యావసర సరకులు అందజేస్తున్న మాజీ సర్పంచ్



రంజాన్‌ను పురస్కరించుకుని రమణయ్యపేటలో ముస్లిం మహిళలకు వస్త్రాల పంపిణీ

నిత్యావసర సరకుల అందజేత

కరప: గ్రామంలో ఆర్థిక ఇబ్బందులు పడతున్న షేక్ మీరా కుటుంబానికి సోమవారం రంజాన్ సందర్భంగా మానవత్వం స్వచ్ఛంద సేవాసంస్థ సమకూర్చిన నిత్యావసర సరుకులను గ్రామ మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు అందజేశారు. షేక్ మీరా కుటుంబ పరిస్థితిని తాతీలు సంస్థకు తెలియజేయగా వారు నిత్యావసర సామగ్రిని సమకూర్చారు.

నవమి వేడుకలకు పందిరి రాట



పందిరి రాట ముహూర్తం చేస్తున్న భక్తులు

కాకినాడ రూరల్: శ్రీరామ నవమి వేడుకలకు రామాలయాలు ముస్తాబవుతున్నాయి. ఏప్రిల్ 6న శ్రీరామ నవమిని పురస్కరించుకుని కాకినాడ అర్బన్ ఒకటో డివిజన్ రమణయ్యపేట కాపుల రామాలయం వద్ద సోమవారం ఉదయం ఐరెడ్డి సత్యనారాయణ దంపతుల ఆధ్వర్యంలో పందిరి రాట ముహూర్తం చేసి సీతారాముల కల్యాణోత్సవాలకు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకుడు రంబాల వెంకటేశ్వరరావు, నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఐరెడ్డి లక్ష్మణరావు, పెంట రాంబాబు, రమణ, ఆకుల సూరిబాబు, కాశీ ప్రసాద్, రామ భక్తులు పాల్గొన్నారు.

సీతారామస్వామి ఆలయంలో..

బోట్‌క్లబ్: స్థానిక మెయిన్‌రోడ్డులోని సీతారామస్వామి ఆలయంలో ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకూ శ్రీరామనవమి వేడుకలు నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ యర్రా వేంకటేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తేదీన సీతారామలును వధూవరులుగా చేయడం, 6న శ్రీరామనవమి సందర్భంగా సీతారామస్వామి దివ్య కల్యాణమహోత్సవాలు వైభవంగా జరుగుతాయన్నారు. కల్యాణంలో పాల్గొనే దంపతులు ముందుగా ఆలయంలోని కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



సామర్లకోట పంచారామ క్షేత్రంలో కుమారారామ భీమేశ్వరస్వామి

సామర్లకోట: స్థానిక పంచారామ క్షేత్రం బాలాత్రిపుర సుందరి సమేత కుమార రామభీమేశ్వర ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలుగు సంవత్సరాది, విశ్వావసు నామ సంవత్సరంలో తొలి సోమవారం కావడం, రంజాన్‌ను పురస్కరించుకొని సెలవుదినం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. పిఠాపురం మహారాజా గోత్ర నామాలతో ఆలయ పండితులు నిర్వహించిన తొలి అభిషేకం, తొలిపూజలను తిలకించడానికి క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. అమ్మవారికి కుంకుమ పూజలు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులు ద్వజస్థంబం వద్ద ఉన్న శివలింగానికి స్వయంగా అభిషేకాలు చేసుకున్నారు. ఈఓ బళ్ల నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు వేమూరి సోమేశ్వరశర్మ, శ్రీకాకుళపు సత్యనారాయణమూర్తి, వినయ్, సన్నిధిరాజు వెంకన్న, చెరుకూరి రాంబాబు పూజాదికాలు నిర్వహించారు. ఆలయ సిబ్బంది, భక్త సంఘ నాయకులు సేవలందించారు.

పాస్టర్ ప్రవీణ్ మృతికి సంతాపంగా శాంతి ర్యాలీ



కరపలో శాంతిర్యాలీ నిర్వహిస్తున్న మండల పాస్టర్లు

కరప: పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై దర్యాప్తు జరిపించాలని కోరుతూ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కరపలో సోమవారం శాంతి ర్యాలీ నిర్వహించారు. మండల పాస్టర్లు స్థానిక హౌస్ ఆఫ్ ప్రేయర్ చర్చి వద్దకు చేరుకుని శాంతి ర్యాలీ చేశారు. ఫెలోషిప్ అధ్యక్షుడు రెవరెండ్ పి.సత్యప్రసాద్, కన్వీనర్ డాక్టర్ జె.పాల్‌ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ డి.ఏసురత్నం, కార్యదర్శి డాక్టర్ పి.శామ్యూల్‌రాజు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఐ.జాన్ సూర్యప్రకాష్ మాట్లాడుతూ ప్రవీణ్ మృతిపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించి, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండలంలోని పాస్టర్లు కరప నుంచి కాకినాడలో నిర్వహించిన జిల్లా స్థాయి ర్యాలీలో పాల్గొని సంఘీభావం ప్రకటించారు.

ఘనంగా బద్దిగడుగు ఉత్సవం



నూకాలమ్మ తల్లి ఆలయం వద్ద బద్దిని తీసుకువస్తున్న ఆసాదులు

పెద్దాపురం: కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి బద్దిగడుగు ఉత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ఈఓ ఆర్.సౌజన్య ఆధ్వర్యంలో ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఏటా ఉగాది రోజున అమ్మవారి ఆలయ తలుపులు మూసివేసి మరుసటి రోజున ఆలయ తలుపులు తెరచి బద్ది ఉత్సవాన్ని నిర్వహిస్తుంటారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆసాదులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

కరప మండల గ్రామ సర్పంచ్‌లు, గ్రామకార్యదర్శులు

ఎం.అనుపమ, ఎంపీడీఓ 9346790319,
పెంకే శ్రీలక్ష్మి, ఎంపీపీ 9908778808

గ్రామం	సర్పంచ్		కార్యదర్శి	
అరట్లకట్ట	గోపి సత్యవేణి	7993605566	వై.రామ్‌జీ	7416299365
జి.భావారం	రొక్కాల గనిరాజు	9502319888	కె.సంతోష్ మహదేవశర్మ	9666731272
గొడ్డటిపాలెం	గోన అనూష	8247395677	పి.త్రిమూర్తులు	9912985999
గొర్రిపూడి	కానూరి రమాదేవి	6301293869	కేఎస్ఎస్ సుధారాణి	9441031469
			ఎస్.వీరబాబు	9959327477
కరప	సాదే ఆశాజ్యోతి	9532066467	యు.నిర్మలాదేవి	9705687699
కొరిపల్లి	పలివెల నాగేశ్వరరావు	9666375249	ఆర్.సుబ్బలక్ష్మి	9640833799
కూరాడ	రావుల సూర్యచంద్రావతి	9014124070	ఎం.దుర్గాప్రసాద్	9494894376
నడకుదురు	దేగల లలితకుమారి	9666566235	వి.గోపాలకృష	9491369021
			కె.వరిజ	9676476445
పాతర్లగడ్డ	నాగిరెడ్డి ఏసుబాబు	9948445419	పి.సుధాకర్	8309460718
పెదకొత్తూరు	చింతా నాగలక్ష్మి	9848295290	పి.సునీల్	9705804540
పెద్దాపురప్పాడు	బిరుదా సరస్వతి	7993903954	ఎం.వీరభద్రరావు	9248356675
సిరిపురం	నున్న సుజాత	9989417657	డి.దుర్గాభవాని	9491729558
వాకాడ	అడబాల సత్య	9951975888	పి.సునీల్	9705804540
వలసపాకల	వాసంశెట్టి రామారావు	9553395145	ఎం.విజయలక్ష్మి	9912495319
వేళంగి	సవిలే నీలిమ	8790503563	పి.వీరభద్రరావు	7702400927
విజయరాయుడుపాలెం	వి.సీతారామరాఘవ	9182824192	ఎస్.వీరబాబు	9959327477
యండమూరు	మార్శెళ్ల శ్రీనివాసరావు	8688433626	పిఎస్‌వీఆర్ బహ్మానందం	9912697957
జెడ్.భావారం	కొత్త నాగలక్ష్మి	9014074678	వి.శ్రీదేవి	9490710952
పెనుగుదురు	రెడ్డిపల్లి వెంకటమాధవి	8498033555	బి.చంద్రకళ	7036554234
గురజనాపల్లి	అనుసూరి శ్రీనివాసరావు	9640273737	ఎంవీఎస్ఎస్ఎన్ సురేష్	9949859045
కొంగోడు	నక్కా అప్పలస్వామి	9494106999	పి.వీరభద్రరావు	7702400927
వేములవాడ	కమిడి మంగాదేవి	9959570866	పి.ఉమామహేశ్వరి	9848914135
ఉప్పలంక	బొమ్మిడి నయోమి	6305247836	ఎం.భవాని	7989606142

రిజిస్ట్రేషన్ శాఖలో అధికారులు ఫోన్ నెంబర్లు..

కాకినాడ జిల్లా పరిధిలో:ఉమ్మడి జిల్లా అధికారులు, కాకినాడ జిల్లా సబ్‌రిజిస్ట్రార్లు....

ఉమ్మడి జిల్లా డీఐజీ	బి.శివరామ్	(7093921397)
ఉమ్మడి జిల్లా మార్కెట్ అండ్ ఆడిట్ జిల్లా రిజిస్ట్రార్	జె.జయలక్ష్మి	(7093921417)
కాకినాడ జిల్లా రిజిస్ట్రార్ (ఇన్‌చార్జి)	జె.జయలక్ష్మి	(7093921399)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-1	ఆర్.వి .రామారావు	(7093921405)
కాకినాడ జాయింట్ సబ్‌రిజిస్ట్రార్-2	పి.ఎస్.వి.ఎస్.ఎస్.వీరభద్రరావు	(7093921406)
సర్పవరం సబ్‌రిజిస్ట్రార్	వి.శ్రీనివాస్	(7093921413)
జగ్గంపేట సబ్‌రిజిస్ట్రార్	సీహెచ్.రమేష్‌బాబు	(7093921404)
పెద్దాపురం సబ్‌రిజిస్ట్రార్	పి.విజయలక్ష్మి	(7093921408)
పత్తిపాడు సబ్‌రిజిస్ట్రార్	వి.వి.డెనియల్	(7093921410)
సామర్లకోట సబ్‌రిజిస్ట్రార్	బి.వి.వి సత్యనారాయణ	(7093921412)
పిఠాపురం సబ్‌రిజిస్ట్రార్	వి.రమాదేవి	(7093921409)
తాళ్లరేవు సబ్‌రిజిస్ట్రార్	పి.శారద	(7093921415)
తుని సబ్‌రిజిస్ట్రార్	టి.సుబ్బారెడ్డి	(7093921416)
కాకినాడ డీఐజీ కార్యాలయంకు సబ్‌రిజిస్ట్రార్	ఆర్.శ్రీనివాసరావు	(7093921398)
కాకినాడ మార్కెట్ అండ్ ఆడిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.శ్రీనివాస్	(9848453534)
కాకినాడ చిట్ సబ్‌రిజిస్ట్రార్	ఎ.సునందశ్రీ	(7093921400)

శతశాతం వసూళ్లు లక్ష్యంగా..

- ఇంటింటికీ పంచాయతీ సిబ్బంది
- ఆర్థిక సంవత్సరం ముగియడంతో గ్రామస్తులను చైతన్యపరుస్తున్న వైనం
- కాకినాడ రూరల్‌లో 84 శాతం వసూళ్లు



కాకినాడ రూరల్‌లో ఇంటి పన్ను చెల్లించిన వారికి రశీదు అందిస్తున్న ఈఓ పీఆర్డీ రామాంజనేయులు

కాకినాడ రూరల్: ఆర్థిక సంవత్సరం ముగింపు అంటే అందరికీ భయమే. ఇంటి పన్నుల కోసం ప్రజలకు అధికారులు నుంచి వత్తిళ్లు, అధికారులకు ప్రభుత్వ పెద్దలను నుంచి టార్గెట్లు వగైరా. పట్టణాలలో చాలా వరకు ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టేస్తారు. కానీ పల్లెల్లో అలా కాదు. తమ ఆర్థిక వెసులుబాటును బట్టి పన్నులు చెల్లిస్తారు. ఆర్థిక సంవత్సరం ముగింపు వంటి లెక్కలతో వారికి పని లేదు. అయినప్పటికీ కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పన్నులు వసూళ్ల కోసం ప్రజలను వెంటాడుతున్నారు. మార్చి నెలాఖరులోగా పాత బాకీలతో సహా పన్నులు వసూళ్ళు చేపట్టాలని జిల్లా, మండల, గ్రామ పంచాయతీ స్థాయి అధికారులకు పంచాయతీ రాజ్ కమిషనర్ పక్షానికొక సారి సమీక్షల ద్వారా లక్ష్యాలు నిర్దేశించడంతో వారంతా పల్లె ప్రజలను వెంటాడుతున్నారు. పన్ను వసూళ్ల కోసం పంచాయతీ కార్యదర్శులు, బిల్లు కలెక్టర్లు, పంచాయతీ సిబ్బందితో పాటు మండల స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి వత్తిడి చేయడంతో గత్యంతరం లేక చాలా వరకు పన్నుల చెల్లింపులు పల్లె ప్రజలు చేపట్టారు. కాకినాడ రూరల్ మండలంలో మొత్తం 18 గ్రామ పంచాయతీలకు హౌస్ ట్యాక్స్ అసెస్‌మెంట్లు 41,652 ఉన్నాయి. ఏటా సుమారు రూ.9.3 కోట్లు ఇంటి పన్ను ద్వారా ఆదాయం లభిస్తుంది. కాకినాడ రూరల్‌లో పాత బకాయిలతో కలిపి మార్చి నెలాఖరు నాటికి రూ.12.17 కోట్లు వసూలు చేయాల్సి ఉంది. పంచాయతీ కార్యదర్శులకు మార్చి నెలాఖరు నాటికి 90 శాతం వరకు వసూలు చేయాలనే టార్గెట్‌ను అధికారులు నిర్దేశించడంతో వారంతా గ్రామాలలో ఇంటి పన్నులు చెల్లించవల్సిన వారి వద్దకు వెళ్లి పన్నులు కోసం ఒత్తిళ్ళు తీసువచ్చారు. ప్రస్తుతం రబీ వరి సాగుతో పెట్టుబడులు పెడుతూ వ్యవసాయ పనుల్లో బిజీగా గడుపుతున్న రైతులు చెల్లింపు కోసం ఇబ్బందులు పడాల్సి వస్తోంది. కొందరు ఇంకా కట్టలేకపోయారు. సోమవారం నాటికి సుమారు రూ.10.5 కోట్లు అంటే 84 శాతం పన్నులను సిబ్బంది వసూలు చేశారు. ఆర్థిక సంవత్సరం ముగిసినా ఏప్రిల్ నెలలోనూ వసూళ్లు కొనసాగించి నూరు శాతం పన్నులు వసూలు చేస్తామని గ్రామ పంచాయతీల సిబ్బంది చెబుతున్నారు.

ట్రెజరీలో జమ

నూరు శాతం వసూళ్ల లక్ష్యంతో ఇంటి పన్నులు వసూలు చేపట్టాం. మార్చి నెలాఖరు నాటికి 84 శాతం మాత్రమే పూర్తయ్యింది. గ్రామ పంచాయతీల పరిధిలో వసూలైన ఇంటి పన్నులను ఆయా పంచాయతీల పద్దులకు చలానాలు తీసి ట్రెజరీలో జమ చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు చలానాలను మేము నిత్యం పరిశీలిస్తున్నాం. ఇంటి పన్నులన్నీ జనరల్ ఫండ్‌గా గ్రామాలలో రోడ్లు, డ్రైనేజీలు వంటి అభివృద్ధి పనులతో పాటు పారిశుధ్య కార్మికులకు, కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు చెల్లించుకునే వెసులుబాటు ఉంది.

– రామాంజనేయులు, ఈఓ పీఆర్డీ, కాకినాడ రూరల్

అంతరతో అదనపు ఆదాయం

- అసలు పంట పెట్టుబడికి ఆధారం
- స్వల్ప కాలంలో రైతులకు చేదోడు
- ప్రోత్సహిస్తున్న అధికారులు



బొప్పాయి తోటలో అంతర పంటగా బంతి పూల సాగు



బొప్పాయి తోటలో అంతర పంటగా పుచ్చ సాగు

పిఠాపురం: వేసిన పంట చేతికి వచ్చే వరకు రైతుకు ఆదాయం ఉండదు. ఆదాయం వచ్చే వరకు పెట్టుబడి తప్పదు. దీంతో రైతుకు ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఈ నేపథ్యంలో రైతులు అంతర పంటలపై దృష్టి సారించారు. అసలు పంట చేతికి వచ్చే వరకు అంతర పంటల ద్వారా అదనపు ఆదాయాన్ని ఇస్తుండడంతో పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన అవసరం లేకుండా పోతోంది. పిఠాపురం నియోజకవర్గంలో సుమారు ఆరు వేల ఎకరాల్లో బీర, బొప్పాయి, కొబ్బరి, మామిడి, వంగ, టమాటా, దొండ, బెండ, బీర, చిక్కుడు వంటి వాణిజ్య పంటలు సాగవుతున్నాయి. వీటిలో దొండ, బెండ, వంగ, బొప్పాయి, మామిడి, కొబ్బరి, కోకో తదితర పంటలలో అంతర పంటలుగా చామంతి, బంతి, కనకాంబరం, పుచ్చ, బీర, కాలిఫ్లవర్, కాబేజీ, వంటి పంటలు సాగు చేస్తున్నారు. దీంతో పంట అందుబాటులోకి వచ్చే సమయానికి ఈ అంతర పంటలు ముందుగానే కోతకు వచ్చి ఆదాయాన్ని ఇస్తున్నాయని తద్వారా తమకు ఆర్థిక భారం తగ్గుతున్నట్లు రైతులు చెబుతున్నారు. దీంతో నియోజకవర్గంలో పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో అంతర పంటల సాగు జోరుగా సాగుతోంది. ఈ పంటలను సేంద్రీయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. దీంతో వీటి సాగుకు పెట్టుబడి తగ్గి ఆదాయం ఎక్కువగా వస్తున్నట్లు రైతులు చెబుతున్నారు.

పెట్టుబడి సమస్య తగ్గింది

మా పొలంలో బొప్పాయి సాగు చేపట్టాను. పంట చేతికి రావడానికి కొన్ని నెలలు పడుతుంది. అప్పటి వరకు పెట్టుబడి తప్ప ఆదాయం ఉండదు. దీంతో ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మా బొప్పాయి తోటలో అంతర పంటగా బంతి సాగు చేశాను. బంతి తోట కేవలం నెల రోజుల్లోనే అందుబాటులోకి వచ్చి ప్రతి రోజు ఆదాయం వస్తోంది. ఎండాకాలం కావడంతో పూలకు మంచి గిరాకీ కూడా ఉండి ఆదాయం బాగుంది. దీంతో ఒక పక్క ఆదాయం తీసుకుంటు మరో పక్క బొప్పాయి పంటకు కావాల్సిన పెట్టుబడి పెడుతున్నాను. అంతర పంటల సాగు వల్ల ఆదాయం వస్తుండడంతో చాలా మంది రైతులు ఈ విధానం చేపట్టారు.

– గట్టిం రాంబాబు, రైతు, దుర్గాడ, గొల్లప్రోలు మండలం

బహుళ ప్రయోజనాలు



అంతర పంటలు సాగు వల్ల రైతులకు చాలా ప్రయోజనాలు ఉన్నాయి. అంతర పంటల సాగు వల్ల భూమిలో తేమ శాతం తగ్గకుండా ఉంటుంది. భూమి సారవంతమవుతుంది అవుతుంది. రైతుకు అదనపు ఆదాయం వస్తుంది. అంతర పంటల్లో పూల తోటలు పుచ్చ, టమాటా, చిక్కుడు వంటి పంటలు వేయడం వల్ల సీజన్‌ను బట్టి ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశాలు ఉన్నాయి. దీంతో రైతులకు అంతర పంటల సాగుపై అవగాహన కల్పించడం వల్ల ఎక్కువ మంది రైతులు ఆ సాగు ఎక్కువగా చేపట్టారు. పూల వ్యాపారం ఎక్కువగా ఊపందుకుంది. పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో ప్రతి రోజు సుమారు 5 టన్నుల వరకు వివిధ రకాల పూల విక్రయం జరుగుతోంది.

– కేఎస్ శైలజ, ఉద్యాన శాఖాధికారి, పిఠాపురం